Eenadu, 24/5/26, Page No. 7

# అంతరిక్ష 'మెనూ'!

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వచ్చే ఏడాది ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గగన్‌యాన్ అంతరిక్ష యాత్రలో పాల్గొనే మన వ్యోమగాములకు అవసరమైన ఆహారాన్ని హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ప్రత్యేకంగా రూపొందిస్తోంది. కిచిడీ, మటన్‌రోల్స్, చికెన్ నగ్గెట్స్, పండ్ల మిశ్ర



గగన్‌యాన్‌లో పాల్గొనే భారత వ్యోమగాములు

మాల వరకు వైవిధ్యభరితమైన పదార్థాలపై మరో సంస్థతో కలిసి రెండేళ్లుగా ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఈ ఏడాది నవంబరులో నిర్వహించనున్న 14 రోజుల భూ గురుత్వాకర్షణ లేని వాతావరణ అధ్యయనంలో ఈ ఆహారాన్ని తొలుత పరీక్షించనున్నారు. సూక్ష్మ గురుత్వాకర్షణ పరిస్థితుల్లో ఆహారం పాడవకుండా ఉండటమే కాకుండా, వ్యోమగాములకు అవసరమైన పోషకాలను అందించే ఫార్ములేషన్ల తయారీపై దృష్టిసారించారు. - ఈనాడు, హైదరాబాద్